# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికాప్రకటన-1 తేది. 28102014

ఈసారి శాసనసభ సవమావేశాల్లో సమస్యలపై ఎక్కువ చర్చ జరిగేందుకు, సభ్యులు మాట్లాడడానికి ఎక్కువ సమయం కేటాయించడానికి వీలుగా ప్రతి రోజు సాయంత్రం సెషన్ కూడా నిర్వహించాలని, శనివారాలు కూడా సమావేశాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. నవంబర్ 5 నుండి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని కేబినెట్ లో నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సభా కార్యక్రమాల నిర్వహణపై మంగళవారం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సమీక్ష నిర్వహించారు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు విద్య శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి రాజాసదారాం, సిఎంఓ ముఖ్య కార్యదర్శి ఎస్.నర్సింగ్ రావు తదితరులతో విస్తృతంగా చర్చించారు. సమావేశాలు దాదాపు నెల రోజుల పాటు జరుగుతాయి. సమావేశాల మొదటి రోజే శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. శాసనమండలిలో ఉప ముఖ్యమంత్రి డా.టి.రాజయ్య బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్‌ను క్షుణ్ణంగా చదువుకోవడానికి వీలుగా నవంబర్ 6న శాసనసభ, శాసనమండలికి సెలవు ఉంటుంది. 7, 8,10 తేదిలలో బడ్జెట్ పై చర్చ, సమాధానం ఉంటుంది. ఆ తరువాత వివిధ శాఖల పద్దులపై చర్చ జరుగుతుంది. 40 దాకా ఉండే పద్దులను 8 భాగాలుగా విభజించి ఒక్కో గ్రూపుకు ఒక్క రోజు చర్చ జరిగే విధంగా సమయం కేటాయించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రతిరోజు ప్రశ్నోత్తరాల సమయాన్ని పార్లమెంట్ సాంప్రదాయాలకనుగుణంగా గంట సేపు నిర్వహిస్తారు. బడ్జెట్ పై చర్చ తరువాత ఒక రోజు జీరో అవర్, మరొక రోజు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గ సమస్యలు ప్రస్తావించడానికి సమయం కేటాయిస్తారు. అసెంబ్లీలో, మండలిలో సభ్యుల సంఖ్యను బట్టి ఆయా పార్టీలకు సమయం కేటాయిస్తారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడినందున గతంలోని చట్టాలను మార్చి వాటి స్థానంలో కొత్త చట్టాలు చేసే విషయాన్ని కూడా అసెంబ్లీలో నిర్ణయిస్తారు. కొత్త చట్టాలకు సంబంధించి ప్రతిరోజు సాయంత్రం చర్చ జరుగుతుంది. ప్రభుత్వ ప్రధాన

కార్యదర్శి రాజీవ్ శర్మ, అసెంబ్లీ కార్యదర్శి రాజాసదారాం ఏ ఏ చట్టాలను మార్చాలనే అంశాలపై బుధవారం నుండే కసరత్తు ప్రారంభిస్తారు. సభ్యులకు వీలైనంత ఎక్కువ సమయం కేటాయించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అభిప్రాయపడ్డారు. శనివారాలు కూడా సమావేశాలు నిర్వహిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. అయితే ఈ విషయంపై బి.ఎ.సి. లో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

అసెంబ్లీలో జరిగే చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న శాఖల బాధ్యతలను మంత్రులకు అప్పగించారు. మంత్రులు తాము నిర్వహిస్తున్న శాఖలతో పాటు అసెంబ్లీలో తమకు కేటాయించిన శాఖలపై జరిగే చర్చలో కూడా ప్రభుత్వం తరపున సమాధానం ఇస్తారు.

నాయిని నర్సింహ్మా రెడ్డి - శాంతిభద్రతలు,

ఈటెల రాజేందర్ - బిసి,ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, దేవాదాయ శాఖ

మహమూద్ అలీ - మైనార్టీల సంక్షేమం,

డా.టి.రాజయ్య - స్పోర్ట్స్, యూత్, కల్చర్, టూరిజం

పోచారం శ్రీనివాసరెడ్డి - మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్

టి.హరీష్ రావు - విద్యుత్, సాధారణ పరిపాలన శాఖ

మహేందర్ రెడ్డి - వాణిజ్య పన్నులు

కె.టి.రామారావు - పరిశ్రమలు, టెక్స్ టైల్స్

జోగు రామన్న - పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ

జగదీష్ రెడ్డి - మహిళా శిశు సంక్షేమం, న్యాయ శాఖ

పద్మారావు - ఆర్ అండ్ బి

---

సిపిఆర్ఓ టు సిఎం